చీకటిలో చిరుదీపం

వింజమూరి కృష్ణమూర్తి

పండగొస్తోందీ అన్న ఆనందం కన్నా ...

పండగకి పిల్లలందరూ వస్తున్నారన్న సంతోషం ఉక్కిరి బిక్కిరి చేస్తోంది నారాయణమూర్తి గారిని, పార్వతమ్మగారిని. ఆ వయసులో కూడా, లేని బలాన్ని కూడదీసుకుని ఒకరి మీద మరొకరు పోటీ పడుతూ ఇంటి పనులు పార్వతమ్మగారు, బజారుపనులు నారాయణమూర్తిగారు చేస్కుపోతున్నారు.

పిల్లలు పెళ్ళిళ్ళయి ఉద్యోగ రీత్యా తలో కోటా దూర ప్రాంతాలకి వెళ్ళిపోయి ఐదేళ్ళపైగా అయింది. ఐదేళ్ల తరువాత మొదటి సారిగా వస్తున్నారు పండగకి. ఇన్నేళ్ళకి కొడుకులూ, కోడళ్ళూ, కూతురు, అల్లుడు మనవలు, మనవరాళ్ళూ వస్తున్నారు. ఉన్నదాంట్లో ఉన్నంత ఏలాటి లోటు రాకుండా ఈ పండుగ మూడురోజులు పిల్లలందరితోనూ సరదాగా గడపాలి. అలాగే రాధ పెళ్ళి విషయం కూడా వీళ్ళందరూ ఉండగానే ఏదో ఒకటి నిర్ణయం చెయ్యాలి అనుకున్నారా దంపతులిద్దరూ.

నారాయణమూర్తిగారు టీచరుగా మూడేళ్ళ క్రితమే రిటైరయ్యారు మధ్య తరగతి మనిషి నీతికి, నిజాయితీకి విలువ ఇచ్చేవాళ్ళంటే ఆయనకి ఇష్టం. తను ఉద్యోగం చేసేది కేవలం తన బ్రతుకు బ్రతకడం కోసమే కాదు, తన విద్యార్థుల భవిష్యత్తు తీర్చి దిద్దాల్సిన బాధ్యత కూడా ఉంది అన్న సిన్సియారిటీ గల మనిషి బహుశా ఈ రోజుల్లో ఇలాంటి వాళ్ళు చాలా అరుదేమో ...

నారాయణమూర్తిగారి భార్య పార్వతమ్మగారు భర్తకి అన్నివిధాలా తన సహకారం అందిస్తూ సంసారాన్ని ఏలాంటి ఒడిదొడుకులు లేకుండా సాఫీగా నడిపే తెలివిగలఇల్లాలు రాజశేఖరం, గోపాలం, జానకి, రాధలు వాళ సంతానం. ఉద్యోగంలో ఉండగానే కొడుకులిద్దరి పెళ్ళిళ్ళూ చేసారు మరో ఏడాదిలో రిటైరవబోతున్నారనగా పెద్ద కూతురు జానకి పెళ్ళి కూడా ఉన్నదాంట్లో ఉన్నంతగా గొప్పగానే చేశారు. కాకపోతే ప్రావిడెంటు ఫండు నుంచి పెద్ద మొత్తం లోనుగా విత్‌డ్రా చెయ్యవలసి వచ్చింది. అదీ సరిపోక బయట ఒకటి రెండు చోట్ల అప్పు కూడా చేశారు.

రిటైరయ్యాక వచ్చిన ప్రావిడెంటు ఫండు బ్యాలెన్సు, గ్రాట్యుటీలతో జానకి పెళ్ళి కి చేసిన అప్పులు పూర్తిగా తీర్చేసి ఊపిరి పీల్చుకున్నారు. ఆ తరువాత ప్రతినెలా వచ్చే పెన్షన్ డబ్బు చాలక ఒకటీరెండు ట్యూషన్లు చెపుతూ మామూలుగా సంసారాన్ని లాగిస్తున్నారు. నారాయణమూర్తిగారు చెయ్యవలసిన మిగిలిపోయిన బాధ్యతల్లా ఒకటే. చిన్న కూతురు రాధ పెళ్ళి చెయ్యటం. రాధ పెళ్ళి చేస్తే నారాయణమూర్తిగారు పూర్తిగా విశ్రాంతి తీసుకోవచ్చు.

ప్రతి ఏడాదీ దీపావళి పండగకి పిల్లల్ని రమ్మని నారాయణమూర్తిగారు నెలరోజులు ముందుగానే ఉత్తరాలు రాసేవారు పెద్దవాడు ఢిల్లీలోనూ, రెండోవాడు బొంబాయిలోనూ, కూతురు అల్లుడితో మద్రాసులోనూ స్థిరపడిపోయారు. ఇన్నేళ్ళలో ఏ నాడూ ఏ ఒక్కరూ రాలేదు. పెద్దాడికి ఇద్దరూ కొడుకులనీ, రెండోవాడికి ఓ కూతురనీ ... కూతురుకి ఓ కొడుకు, ఓ కూతురు అని ఎప్పుడో వ్రాసిన ఉత్తరాలలో చూసారు కాని తను మనవలని, మనవరాళ్ళని చూసుకొని

ఆనందించే అదృష్టానికి నోచుకోలేదు ఆ దంపతులిద్దరూ. అంతంత దూరం వెళ్ళి వాళ్ళని చూసొచ్చే స్తోమత లేదు. పోనీ అలా అని ఒక్కసారి కూడా ఏ ఒక్కళ్ళూ "మీరు రండి నాన్నగారూ...అమ్మా" అని పిలవలేదు. డబ్బు పంపినా రాలేదు. అందుకు బాధ పడ్డారు గాని ఏం చెయ్యగలరు? ప్రతి ఆడదీ ఏదో ఓ విధంగా 'సెలవు దొరకలేదు' 'ఒకళ్ళూ ... 'పిల్లలకి ఒంట్లో బాగాలేదని' మరొకళ్ళూ 'మీ అల్లుడు గారు క్యాంపుకి వెళ్ళాల్సి వచ్చింది అనుకోకుండా' అని కూతురు ఇలా వంకలతో ఇన్నేళ్ళూ రానేలేదు. పిల్లల్ని మనమల్ని మనమరాళ్ళని చూడాలన్న ఆశ, నిరాశగానే మిగిలిపోయింది.

ఈసారి పండగకి పిల్లల్ని రమ్మని రాయకూడదనే నిర్ణయానికొచ్చారు నారాయణ మూర్తిగారు. కాని పార్వతమ్మగారు నారాయణమూర్తిగారు ఉత్తరాలు రాసేవరకూ వదిలి పెట్టలేదు. మగవాడు మనసు ఉన్నా చంపుకోగలడు కాని ఆడది అలా చంపుకోలేదు. అందులోనూ కన్నతల్లి ఎలా చంపుకోగలదు? అందుకే భార్య మాట కాదనలేకపోయారు. తన నిర్ణయాన్ని సడలించుకున్నారు. పిల్లలందరికీ పండగకి తప్పకుండా రమ్మని ఉత్తరాలు రాసారు.

వారం రోజుల్లో పిల్లలందరి దగ్గరి నుంచీ ఉత్తరాలొచ్చాయి- ఈసారి అందరూ వస్తామన్నట్టుగా రాసారు. పెద్దవాడు ఓ వారం రోజులు సెలవు పెట్టుకొని వస్తున్నాను అని రాస్తే, రెండోవాడు 'పండగ మూడురోజులూ తప్పకుండా అక్కడే ఉంటాము మీ కోడలు, పిల్లలతో' అని రాసాడు. కూతురు కూడా పండగ ముందు రోజు వస్తోన్నట్టు ... రిజర్వేషన్ కూడా చేయించబోతున్నట్టు వ్రాసింది. ఈ ఉత్తరాలన్నీ పండగ పదిరోజులుందనగా వచ్చాయి. నారాయణమూర్తిగారు, పార్వతమ్మగారు ఎంతో సంతోషించారు ఇన్నాళ్ళకి పిల్లల్ని, కోడళ్ళని, అల్లుడిని, మనమలని మనమరాళ్ళని చూడబోతూన్నందుకు, వాళ్ళతో పండగ జరుపుకోబోతున్నందుకు. ఓ విధంగా రాధ పెళ్ళి జరిగి పోయిందన్నంత సంతోషించారు

వారం రోజులు ఇట్టే గడిచిపోయాయి పండగ మర్నాడే...ముందురోజు వంటింట్లో పార్వతమ్మగారు స్వీట్స్ ప్రిపరేషన్‌లో మునితేలుతున్నారు. భార్య ఒక్కతే కష్టపడుతూంటే చూడలేని నారాయణమూర్తిగారు ఆ ప్రిపరేషన్‌లో పార్వతమ్మగారికి సహాయ పడుతున్నారు. వంట వండుతూంది రాధ.

"ఇన్ని రకాల స్వీట్స్ ఎందుకు పార్వతీ... ఒక రకమే మరిన్ని చెయ్యలేక పోయావా?' తయారవుతూన్న లడ్డూలు, జిలేబీలు, బాదుషాలు చూసి అడిగారు నారాయణ మూర్తిగారు.

"మీరు మరీ అండీ ... లడ్డూలంటే అల్లుడికి ఇష్టం, చిన్నాడికి బాదుషాలంటే ప్రాణం, పెద్దదానికి జిలేబీలంటే ఇంకేం అక్కరలేదు. ఇన్నాళ్ళకి వస్తున్నారు- వాళ్ళకి ఇష్టమైనవి చేసిపెట్టకపోతే నేనెందుకండీ" పార్వతమ్మగారు పిల్లల్ని తలుచుకుంటూ అంది భర్తతో.

"ఏంటో పార్వతీ పిల్లలొస్తున్నారన్న ఆనందమే గానీ ... నీ గురించి అసలు నువ్వు చూసుకోవటంలేదు. మరీ ఇంత ఇదిగా నీ ఆరోగ్యం కూడా చూసుకోకుండ ఓపిక లేక పోయినా ఇవన్నీ చేసావు. నీది ఒట్టి పిచ్చి అభిమానం" అన్నారు నారాయణమూర్తిగారు భార్య కష్టపడడం చూసి.

'నాది పిచ్చి అభిమానమే అండీ. ఇన్నాళ్ళ కొస్తున్నారు. నా తృప్తికోసం ఇవన్నీ చేసాను. మరి మీరు మాత్రం తక్కువేం? మీకు మాత్రం వాళ్ళ మీద వెర్రి ప్రేమ కాకపోతే అంతంత ఖరీదు చేసి, మన తాహతకు మించినవి ఎందుకు తెచ్చారండీ. మళ్ళీ ఈ బాకీ తీర్చడానికి ఎన్ని నెలలు పడుతుందో అన్న నా మాటలకి మీరు "లేదు పార్వతీ మన పరిస్థితి చూసి ఈరోజు ఇలా ఆలోచిస్తున్నావు గాని లేకపోతే ఇన్నాళ్ళకి ఇంటికి పండగకి వస్తున్న కొడుకులకి, కోడళ్ళకీ, కూతురుకి, అల్లుడికీ, మనమలనీ, మనమరాళ్ళకి ఈ మాత్రం ఖరీదు చేసే బట్టలు పెట్టకపోతే ఏంబాగుంటుంది? బాకీఅంటావా ఎలాగోలాగ సాధ్యమైనంత తొందరగానే తీర్చుదాంలే" అనలేదూ. మీరుమాత్రం పైకి అలా అంటున్నాగానీ, పిల్లలొస్తున్న ఆనందంలో ఈ వయసులో కూడా మీరు మరీ కుర్రాడిలా ఆ పరుగులూ, ఆ కంగారూ నేను గమనిస్తూనే ఉన్నాను.'

భార్య తన మనసులో ఉన్న ఉద్దేశ్యాన్ని గ్రహించినందుకు తనలోతానే చిన్నగా నవ్వుకున్నారు నారాయణమూర్తిగారు.

వంటింట్లో కార్యక్రమం ముగించుకొని, భోజనాలు చేసి హాల్లోకొచ్చేసరికి పదకొండు గంటలయింది. సాయంత్రం లోపలే ఒక్కొక్కరూ దిగుతారు నెమ్మదిగా. రాత్రి ఇల్లు చాలా సందడిగా, పిల్లలతో కళ కళలాడుతూ ఉంటుంది. దీపావళి రేపైనా ఈరోజే ఇంట్లో దీపావళి సందడి వచ్చేస్తుంది రాత్రికి- అనుకున్నారు. పిల్లల రాక కోసం ఎదురుచూస్తూ... వాళ్ళ ఆలోచనలతో మంచంమీద నడుం వాల్చబోతున్న నారాయణ మూర్తిగారికి "పోస్ట్" అన్న కేక వినిపించింది. మరు నిముషంలో రాధ రెండు కవర్లు తెచ్చి నారాయణమూర్తిగారి కిచ్చింది.

ఉత్తరాలు చదివిన నారాయణమూర్తిగారు, చదువుతూండగా విన్న పార్వతమ్మగారు, రాధ





గొప్ప అవకాశము

30 రోజులు ఉచిత ప్రదర్శనము

జెనిథ్ 2 బాండ్ ఆల్ వరల్డ్ ట్రాన్సిస్టర్ రు. 130/- మాత్రము సేల్సుటాక్సు, పోస్టేజి, ప్యాకింగుతోసహా. లైసెన్సు అవసరములేదు. భారతదేశములో ఏ గ్రామము లేక పట్టణమునకుగాని, వి. పి. పి. ద్వారా పంపబడును.

రెండు సంవత్సరములు గ్యారంటీ.

నేడే మీ ఆర్డర్లు పంపండి.

DEEPAK ENTERPRISES (WAP)

86, Gobind Nagar, Ambala Cant 133001

క్యాన్సర్ విముక్తయింది



నా పేరు శ్రీమతి బి. భాగ్యమ్మ వయసు 50 సం. లు. ప్రస్తుతం నేను విజయవాడలో ఉంటున్నాను. క్యాన్సర్ నిపుణులు బయాప్సీ పరీక్షలు చేసి, క్యాన్సర్‌కు సంబంధించిన పెరుగుదలవల్ల నా ఎడమ వక్షం పూర్తిగా చెడిపోయినదని నిర్ధారించారు. వివిధ రకాల మందులు వాడినకూడా ఏమీ మెరుగుదల కనిపించ లేదు. చివరికి నా జీవితం మీద ఆశ వదులుకుని క్రీస్తుభగవానుని మీద భారంవేసి, వారి మీద నమ్మకంతో రోజులను నిరాశతో, భారంగా గడుపుకొంటున్నాను.

ఆయుర్వేద చికిత్స ద్వారా డా. ఎం. బాబారావు గారు క్యాన్సర్‌కు చికిత్స చేస్తున్నారని ఈలోగా నాకు ఒకరి ద్వారా తెలిసింది. ఆయుర్వేద పద్ధతుల ద్వారా చికిత్స చేయించుకోవడం మొదలుపెట్టాను. ఈవిధంగా సుమారు పన్నెండు వారాలు మందులు వాడాను. అప్పుడు ఆరోగ్యం కుదుటపడటానికి క్యాన్సర్ వ్యాధి వల్ల కలిగిన ఆటంకాలు తొలగిపోయి, నా ఆరోగ్యం సంతృప్తికరంగా మెరుగుపొందింది. ప్రస్తుతం నేను విజయవాడలో సాధారణ గృహసంబంధమైన విధులను సక్రమంగా నిర్వహించుకుంటూ నా జీవితాన్ని ప్రశాంతంగా సాగిస్తున్నాను. ఈ భయంకరమైన వ్యాధినుంచి నన్ను, నా కుటుంబాన్ని కాపాడిన డా. ఎం. బాబారావు గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. నిజంగా వారి ఋణం తీర్చుకోలేనిది. ఇట్లు,

శ్రీమతి బి. భాగ్యమ్మ

మొగల్రాజపురం, విజయవాడ—10

డాక్టరు చిరునామా	ఫోన్ నంబర్లు	సంప్రదించు రోజులు
డా. ఎం. బాబారావు క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ 1.1.271/3, చిక్కడపల్లి, హైదరాబాదు—20	64735	ప్రతి గురువారం శుక్రవారం
హోటల్ వు ర ఉస్మాన్ రోడ్, టి. నగర్, మద్రాసు—17	445164	ప్రతి శనివారం
C/o హోటల్ బృందావన్, ఎం.జి. రోడ్, బెంగుళూరు—1	53271	ప్రతి ఆదివారం
C/o హోటల్ మిడ్—టవున్ అంధేరి (వెస్ట్) ఎదుట, రైల్వేస్టేషన్, బొంబై	565734	ప్రతి బుధవారం ఉ. 11 గం.—రా. 7 గం.

చీకటిలో చిరుదీపం

ముగ్గురూ నిరుత్సాహంతో నీరు గారి పోయారు. అవి ఢిల్లీ నుంచి పెద్దకొడుకు, మద్రాసు నుంచి కూతురు వ్రాసిన ఉత్తరం, వాటి సారాంశం, పండగకి రావటం లేదని ... కారణాలు ఏవైనా... వాళ్ళు రావటం లేదన్నది పచ్చినిజం. పిల్లలు రావటం లేనందుకు ఓ పక్క బాధ ఉన్నా కనీసం రెండోవాడు గోపాలం వస్తున్నాడు కదా అని కొంత ధైర్యంగా ఉండగలిగారు ... సాయంత్రానికి అది కూడా నిరాశ అయిపోయింది.

సాయంత్రం గోపాలం నుంచి టెలిగ్రాం వచ్చింది

'జర్నీ పోస్ట్ పోన్ ... నాట్ కమింగ్ లెటర్ ఫాలోస్ ...''

టెలిగ్రాం చదివి దాని సారాంశం భార్యకి చెప్పి...చిన్నగా, నీరసంగా ఓ చిన్న నవ్వు నవ్వారు నారాయణమూర్తి గారు. పిల్లలు రానందుకు బాధపడుతూన్న భార్యని చూసి,

"పిచ్చిదానా ! ఎందుకు బాధపడతావు, రెక్కలొచ్చేదాకానే మన పిల్లలు, రెక్కలొచ్చాక ఎగిరిపోతారు. వాళ్ళకి మన అవసరం ఆసరా అనవసరం. ఎవరి దారి వాళ్ళది. ఎవరి బ్రతుకు వాళ్ళది వాళ్ళని కన్నందుకు పెంచి పెద్దచెయ్యాల్సిన బాధ్యత మనది మన బాధ్యత మనం నెరవేర్చాం వాళ్ళు వాళ్ళ సంసారాలు, బాధ్యతలు చూసుకుంటారు. అంతేగాని మిగిలిపోయిన మన బాధ్యతనికూడా వాళ్ళ మీదకి తోసేస్తే, వాళ్ళకి మాత్రం భారం కాదా ?

కన్నందుకు తల్లిగా నీకు, పెంచి పెద్ద చేసినందుకు తండ్రిగా నాకు ఈ అభిమానం, వాళ్ళమీద ప్రేమ ఉండటం సహజం. కాని ఈ రోజు ఇంకా వాళ్ళు మన పిల్లలే అనీ, మన చెప్పు చేతల్లో ఉండాలనీ మనం అనుకుంటే అది మన పొరపాటేగాని వాళ్ళ తప్పేమీ కాదు.

పార్వతీ ! పెళ్ళిళ్ళు చేసేవరకే పిల్లల మీద తల్లిదండ్రుల బాధ్యత. ఆ తరువాత వాళ్ళు పెళ్ళాల మాటలకి ఎదురు చెప్పరు. కట్నకు ? దాని ముందు కన్నవాళ్ళు, ఎప్పుడూ చిన్నచూపులోనే ఉంటారు. ఇది ప్రకృతి సహజం. దీనికి మనం వాళ్ళని నిందించ వలసిన పని లేదు. నేను ముందే చెప్పాను, వాళ్ళు రారు అని. వాళ్ళని రమ్మని రాయడం

దండగేనని అన్నాను. కాని పిచ్చివాణ్ని ... నీ మనసు తెలుసు కనుక, నీ మాట కాదనలేక, నువ్వు బాధపడతావనీ, నిన్ను నిరాశ పరచడం ఇష్టంలేక రమ్మని రాసాను. దానికి వాళ్ళందరి దగ్గరమంచీ వస్తోన్నట్టుగా ఉత్తరాలు కూడా వచ్చాయి. అనవసరంగా అభిమానాన్ని పెంచుకుని. ఒక్కసారిగా వాళ్ళు రావటం లేనందుకు క్రుంగి పోతున్నాం. తప్పదు. ఈ బాధ మనం అనుభవించి తీరాలి. ఇది ఓ విధంగా మనకి గుణపాఠం కూడా.

పార్వతీ! ఓ విషయం ఎప్పుడూ గుర్తుంచుకో, అభిమానం, ఆప్యాయత అనేవి రెండు వైపుల నుంచీ ఉన్నప్పుడే వాటికి విలువ ఉంటుంది. ఆ విలువ మనకు తెలుస్తుంది. అలా కాకుండా ఏదో ఒకవైపు నుంచే ఉండి మరో వైపు నుండి చుక్కెదురైతే ప్రస్తుతం మన పరిస్థితి లాగా ఉంటుంది. మర్చిపో పార్వతీ ఈ అభిమానాన్ని, ప్రేమించే మనసుని మర్చిపో.

ఇంకా నా గుండెల్లో గుప్పెడంత నమ్మకం, నా కండల్లో కొండంత కాకపోయినా కొనంత బలం ఉన్నాయి. ఓ ఏడాది తిరిగే లోగా రాధ పెళ్ళి చెయ్యలేకపోము. వీళ్ళమీద ఆశ పెట్టుకోవడం మనదే బుద్ధి తక్కువ. ఇంతకీ నా బాధంతా ఇది కాదు కన్నతల్లిని, కన్నతండ్రిని, తోడబుట్టిన చెల్లెల్ని చూడాలని ఇన్నేళ్ళలో ఒక్కసారన్నా ఎందుకు అనిపించలేదా అని. మరి మనం ఎందుకు వాళ్ళ గురించి అనుక్షణం ఆలోచిస్తున్నాము? అన్నదే నాకు అర్థంకాని ప్రశ్న. బాధపడకు పార్వతి. బాధపడకు. పరిస్థితులకి అనుగుణంగా మనం కూడా మారుతూండాలి. ఈ మార్పు తప్పదు.'! తనలో ఉన్న భావాలన్నీ నారాయణమూర్తిగారు పైకి వెలుబుచ్చారు.

భర్త చెప్పిన మాటల్లో నిజం గ్రహించలేక, తెలుసుకోలేక కాదుగాని తల్లిగా, ఆడదానిగా భర్తలా తనూ సర్దుకోలేక పోయారు పార్వతమ్మగారు.

రాధ అన్నయ్యలు, అక్క రానందుకు లోలోనే బాధ పడింది.

పండగ పండగలా లేదు పార్వతమ్మగారికి. నారాయణమూర్తిగారికి నిన్నటివరకూ ఉన్న ఉత్సాహం, చురుకుదనం ఈరోజు రవ్వంతైనా కనిపించటంలేదు వాళ్ళ మొహాలలో. పండగొస్తోందన్న ఆనందం కన్నా, పండగకి పిల్లలొస్తున్నారు అన్న సంతోషంతో ఈ వారం రోజులూ హుషారుగా ఉన్నవాళ్ళు ఈ రోజు పండగ వచ్చినా, పండగకి రాని పిల్లల్ని తలుచుకొని నిరుత్సాహంగా ఉన్నారు.

పండగపూట భోజనాలుఅయ్యాయనిపించి, వంటింట్లోంచె గదిలోకి వచ్చారు ముగ్గురూ. పార్వతమ్మగారు చాప మీద నడుం వాల్చారు. నారాయణమూర్తి గారు పడక కుర్చీలో కూర్చున్నారు. రాధ దీపావళి ప్రత్యేక సంచిక చదువుతూంది గదిలో గోడవారగా కూర్చుని.

ఇంతలో ఎవరో పిలుస్తోంటే చదువుతూన్న వారపత్రికని చేత్తో పట్టుకుని వీధితలుపుతియ్యడానికి వెళ్ళిందిరాధ... తలుపు తెరచి, గుమ్మంముందు నిలబడ్డ అపరిచిత వ్యక్తిని, అతని చేతిలోని సూట్‌కేస్‌ని చూసి కంగారుగా... ఓ క్షణం ఆలోచించింది. రాధ ఆలోచనలకి అడ్డొస్తూ ...

"మాష్టారున్నారాండి" అంటూ అతనే అడిగాడు.

"ఉన్నారు. రండి లోపలకొచ్చి కూర్చోండి" అంటూ పక్కకి తప్పుకుని, కుర్చీ చూపించి, లోపలకొచ్చి నారాయణమూర్తిగారికి చెప్పింది ఎవరో వచ్చినట్టు.

గదిలోంచి బయటకొచ్చిన నారాయణమూర్తిగారిని చూసి ఆ వ్యక్తి 'నమస్కారం మాష్టారూ' అంటూ నారాయణమూర్తిగారి కాళ్ళకి దణ్ణం పెట్టాడు.

అనుకోని ఈ సంఘటనకి నారాయణమూర్తిగారు కాస్త కంగారుపడ్డా రెండు చేతులతో అతని భుజాలు పట్టుకొని పైకి లేవదీశారు. ఎవరా ఇతను? అని ఆలోచించారు.

ఇది గ్రహించిన ఆ వ్యక్తి, "నేను మాష్టారూ! మీ కృష్ణని గుర్తుపట్టలేదూ" అంటూ చెప్పాడు.

నారాయణమూర్తిగారు ఓ క్షణం ఆలోచించారు. ఈ కృష్ణ ఎవరో ఆయనకి గుర్తు రాలేదు. తన దగ్గర చదువుకున్న ఎంతో మంది కృష్ణలలో ఇతను ఎవరా? అని ఆలోచించారు.

"అదేంటి మాష్టారూ, నేను మీ మురళీకృష్ణని. బడిలో నన్ను అందరూ "నారాలబ్బాయి" అని పిలిచేవారు. మీ ఇంట్లో భోంచేసేవాడ్ని– మీ దగ్గర చదువుకున్నాను" అంటూ అన్నీ గుర్తు చేసాడు.

నారాయణమూర్తిగారికి 'నారాలబ్బాయి' అనగానే గుర్తుకొచ్చింది – "నువ్వా మురళీకృష్ణా! గుర్తు పట్టలేక పోయాను. ఎంతగా మారిపోయావు. ఐయామ్ వెరీ సారీ, మరోలా అనుకోకు" అంటూ మురళీకృష్ణని దగ్గరగా తీసుకుని కౌగలించుకున్నారు.

తలుపు వారగా నిలబడి ఇదంతా చూస్తున్న రాధ కూడా అతన్ని గుర్తుపట్టింది. లోపలకెళ్ళి పార్వతమ్మగారికి చెప్పింది. ఆవిడ బయటకొచ్చి మురళీకృష్ణని



పవిత్ర రుద్రాక్ష

1 నుండి 14 ముఖములుగల పవిత్ర రుద్రాక్షలు, చందనం, తులసి, పసుపుపచ్చ మరియు గులాబీరంగుల జపమాలలు, శిలాజిత్తు, గోరోచనం, దక్షిణావర్త శంఖము, అదృష్టమును కల్గించే శ్రేష్ఠమైన రాళ్ళు, లభించును. కోరినవారికి ధరలపట్టి పంప బడును. హిందీ లేక ఇంగ్లీషులో వ్రాయండి.

Shree Jagdamba Bhawan (A.M.) SONEPAT-131001.

డా॥ పి. వి. కె. రావ్, B. A.,

వైద్యవిద్వాన్, వైద్యాచార్య, సెక్స్ స్పెషలిస్ట్.

వివాహము గాయిందా వేయ నవసరము లేదు. హస్త ప్రయోగం, నరముల బల హీనత, శీఘ్రస్ఖలనములకు ఆయుర్వేద చికిత్స. పోస్టు ద్వారా చికిత్స కలదు.

రావూప్ క్లినిక్, టి. బి. రోడ్, తెనాలి,

ఫోన్: 700, 1010.

ప్రతిగృహిణికి ఒక వరప్రసాదము



Sumeet

సుమీత్

TARA-VIJ-10382

విజయ అండ్ కో మెయిన్ రోడ్, గుంటూరు

పద్మ అండ్ కో మెయిన్ రోడ్, గుంటూరు

విజయ అండ్ కో ఏలూరు రోడ్, విజయవాడ

చీకటిలో చిరుదీపం

చూసి "ఏం బాబూ బాగున్నావా?" చాలా మారిపోయావే! మా రాధ వచ్చి చెపితే గుర్తుపట్టాను కానీ, లేకపోతే గుర్తుపట్టలేకపోయే దాన్ని" అంటూ పలకరించింది.

"కులాసాగానే ఉన్నానండీ. మీ రేకాదు మాష్టారు కూడా నన్ను గుర్తుపట్టలేక పోయారు" అన్నాడు మురళీకృష్ణ.

మురళీకృష్ణ ఇన్నాళ్ళూ తనెక్కడున్నదీ, ఏం చేసేదీ, ఒకటి రెండుసార్లు మాష్టారు దెక్కడున్నరో తెలుసుకోవాలని చేసిన ప్రయత్నాలు ఫలించకపోవటం—అన్నీ వివరంగా పూసగుచ్చినట్లు చెప్పాడు.

అన్నీ విన్నాక "ఇంతకీ ఇప్పుడేం చేస్తున్నావు? నేను ఈ ఊళ్లో ఉన్నట్టుగా ఎలా తెలిసిందీ?" అనడిగారు నారాయణమూర్తిగారు.

"మాష్టారూ! ఆ మధ్య పబ్లిక్ సర్వీస్ కమీషన్ పరీక్షలు వ్రాసాను, తరువాత ఇంటర్వ్యూకి కూడా వెళ్ళి వచ్చాను. నేను సెలెక్ట్ అయ్యాను. మొన్ననే నాకు ఆర్డర్స్ వచ్చాయి. నన్ను ఈ ఊరికి అసిస్టెంట్ కలక్టర్‌గా పోస్ట్ చేసారు. రేపు ఇక్కడ జాయిన్ అవాలి. ముందు మీరిక్కడున్నారని నాకు తెలీదు. నిన్న అనుకోకుండా కాకినాడలో మా క్లాస్‌మేట్ గురుమూర్తి ... అదే మాష్టారూ మన శేఖరం మాష్టారు అబ్బాయి కలిసాడు. మాటల్లో ఇలా సెలెక్ట్ అయినట్టు, నాకు ఈ ఊరికి పోస్టింగ్ వచ్చినట్టు చెప్పినప్పుడు తనే మీరిక్కడున్న విషయం చెప్పి మీ అడ్రసు కూడా ఇచ్చాడు. గురుమూర్తి చెప్పినప్పుడు నిజంగా నేను నమ్మలేదు ముందు. ఆ తరువాత నాకు వింత ఆనందం, సంతోషం కలిగిందో! ఓ పక్క పోస్టింగ్ వచ్చినందుకు, అదీ మీరున్న ఊరికి వచ్చినందుకు, అంతకన్నా మీ రిక్కడున్నారని గురుమూర్తి ద్వారా తెలిసినందుకు. అందుకే నా అన్నవాళ్ళు ఎవరూలేని నాకు మీరే అన్నీ అన్న అభిప్రాయంతో ఈ పండగ పూట మీ దగ్గరకొచ్చి మీకీ శుభవార్త చెప్పాలనిపించింది. మీ ఆశీస్సులు తీసుకోవాలనిపించింది. అందుకే ఉదయమే బయలుదేరి కాకినాడ నుండి తిన్నగా వచ్చేశాను." అంటూ పూర్తి చేసాడు మురళీకృష్ణ.

"మురళీకృష్ణ! ఐయామ్ వెరీ వెరీ ప్రౌడ్ ఆఫ్ యూ ... మై హార్టీ కంగ్రాచ్యు

భ్రమ

వల్మీకంమీద కూర్చున్న
క్రౌంచాన్ని జూచి
కంగారు పడకు బ్రదర్
అది కూర్చున్నది
ఆదికవి
కాకలం కోసం కాదు
చెదకోసం.

—విస్ మునిసుందరం

లేషన్స్ టు యూ ... నిజంగా నేను చాలా గర్వపడుతున్నానోయ్, నా శిష్యుడు ఈ రోజు ఇంతటి ఉన్నత పదవిలో ఉన్నందుకు. అందులోనూ నేనున్నచోట మళ్ళీ పదవిలో ఉండటం నాకు మరింత గర్వంగా ఉంది" అన్నారు.

"మాష్టారూ! ఇదంతా మీ ప్రోద్బలం, మీ ఆశీర్వాదమే మాష్టారూ. ఈ రోజు నే వింత వాణ్ణి అయ్యానంటే...అదంతా మీ చలువే మాష్టారూ. నిజంగా ఆ రోజుల్లో ఏ ఆసరా లేని ఒంటరిగాణ్ణి నన్ను చేరదీసి, నాకో నీడనిచ్చి, నాకో దారి చూపించారు. అంతే కాకుండా మన మాష్టార్లందరి ఇళ్లలోనూ వారాలు కూడా ఏర్పాటు చేశారు. బళ్లో పిల్లలు నన్ను "వారాలబ్బాయి" అని హేళన చేస్తున్నారని తెలిసిన మీరు ఆ రోజు మంచి మీ యింట్లోనే మీ మనిషిగా ప్రతిరోజూ నాకు భోజనం ఏర్పాటు చేసారు. నా మీద ప్రత్యేక శ్రద్ధ చూపించి స్కూల్లోనే కాకుండా — ఇంట్లో కూడా నాకు తెలీనివి చెప్పి నన్నో మంచి మనిషిగా తీర్చిదిద్దారు...మాష్టారూ ఆ రోజు నా మీద మీరు మీ మంచితనాన్ని మానవత్వాన్ని చూపించకపోతే ఈ రోజు ఈ స్థితికి వచ్చేవాడినా?

ఆ రోజు బిగిబిగిగా నేల మీద ఆసరా లేకుండా అల్లుకుపోతూన్న నా భవిష్యత్తనే తీగలకి మీరు పందిరి వేసి ఆసరా చూపించారు. లేకపోతే ఆ తీగలు అలాగే ఎటుపడితే అటు అల్లుకుపోయి చెల్లాచెదురై పోయేవి. కాదా? నేను ఏంచేస్తే మీ ఋణం తీర్చ గలుగుతాను మాష్టారూ" అంటూ నారాయణ మూర్తిగారి రెండు చేతులూ పట్టుకున్నాడు మురళీకృష్ణ.

'మురళీకృష్ణా! నువ్వు అలా ఫీలవకూడదు. ఇందులో నేను చేసిందేముంది? నీకా తెలివి ఉంది నీ అంతట నువ్వు ఈ రోజు ఈ పొజిషన్‌కి వచ్చావు' అంటూ 'అవన్నీ తరువాత తీరిగ్గా మాట్లాడుకుందాం, ముందు లేచి స్నానం చేసిరా, భోజనం చేద్దువుగాని. ఈ రోజు మాకు చాలా ఆనందంగా ఉంది. పండగపూట నువ్వు వచ్చినందుకు' అంటూ నారాయణమూర్తిగారు మురళీకృష్ణని గదిలోకి తీసుకొచ్చారు.

మురళీకృష్ణ స్నానంచేసి వచ్చేసరికి ... వంటింట్లో రాధ భోజనం వడ్డించింది. మురళీకృష్ణ భోంచేస్తుంటే అతనికి అటు పక్క, ఇటుపక్క పార్వతమ్మగారు, నారాయణ మూర్తిగారు కూర్చుని కబుర్లు చెబుతున్నారు దగ్గరుండీ అన్నీ మరీ మరీ అడిగి, బలవంతంగా తినిపించారు మురళీకృష్ణ చేత.

నారాయణమూర్తిగారు, పార్వతమ్మగారు ఇప్పుడు పిల్లలు గురించి కాని, వాళ్ళు పండగకి రాలేదన్న సంగతి గురించి గాని ఆలోచించటంలేదు వాళ్ళకి ఇపుడు మురళీకృష్ణే కనబడుతున్నాడు. అందులో పండగపూట వచ్చినందుకు ఎంతో సంతోషపడుతున్నారు. పిల్లలు రాలేదన్న వెలితి కనిపించటంలేదు ఇద్దరికీ. పార్వతమ్మగారికి, నారాయణమూర్తి గారి మాటలు గుర్తుకొచ్చాయి. 'అభిమానం రెండువైపుల నుంచీ ఉన్నప్పుడే దానికి విలువ వుంటుంది. ఆ విలువ మనకి తెలుస్తుంది.' కాకపోతే ఏమీకాని మురళీకృష్ణ మీద తమకి ఇంత అభిమానం-అలాగే మన మీద ఎందుకతనికి అభిమానం? ఇలా ఆలోచించారు పార్వతమ్మగారు.

కబురలో ఎన్నో విషయాలు పాలు పంచుకున్నారు. చిన్నప్పుడు స్కూల్లో పిల్లల్ని కొట్టడం దగ్గర నుంచి కాలేజీ విషయాలు, ఉద్యోగాలు, పిల్లలు, సంసారాలూ అన్నీనూ. మురళీకృష్ణ మాష్టారి పిల్లలు గురించి, ఎక్కడున్నదీ, ఏంచేస్తున్నదీ ఎందుకు పండగకి రాలేదో, అన్నీ తెలుసుకున్నాడు అతనికి వాళ్ళమీద ఓ రకమైన అభిప్రాయం కూడా ఏర్పడింది. మాష్టారినీ, పార్వతమ్మగారిని చూస్తే జాలేసింది కూడా ఈ విషయం గురించే ఆలోచిస్తూ ఓ చిన్న కునుకు తీశాడు.

నారాయణమూర్తిగారికి, పార్వతమ్మగారికి ఒకే ఫీలింగ్. తమ కన్న పిల్లలకి తమ మీద లేని ఈ అభిమానం, ఏ తల్లో కన్న ఈ పిల్లవానికి తమ మీద ఎందుకీ అభిమానం? కొన్నాళ్ళు తిండి పెట్టి, నీడ నిచ్చినందుకు ఇంత అభిమానం అయితే ... కని, పెంచి, పెద్దచేసిన తమ పిల్లలకి తమ మీద ఎందుకు లేదీ అభిమానం. జవాబు లేని ఈ ప్రశ్నలు ప్రశ్నలుగానే మిగిలిపోయాయి.

సాయంత్రం అవుతోంది, అందరూ స్నానాలు ముగించి, కొత్తబట్టలు కట్టుకున్నారు. గోపాలం కోసం తెచ్చిన బట్టలని మురళీకృష్ణకి ఇచ్చారు కట్టుకోమని పార్వతమ్మగారు. నారాయణమూర్తిగారు పిల్లలు, మనుమలు, మనుమరాళ్ళు కాలుస్తారని తెచ్చిన మందుగుండు సామానంతా తెచ్చి అరుగు మీద పెట్టారు పార్వతమ్మగారు.

కుర్చీలేసుకొని వరండాలో నారాయణ మూర్తిగారు, పార్వతమ్మగారు, మురళీకృష్ణ కూర్చున్నారు. వరండా చుట్టూ గోడ మీద ప్రమిదలు పెట్టి, వత్తులు వేసి నూనె పోస్తోంది రాధ.

"అమ్మాయి రాధా ఆ పనయ్యాక లోపల దేముడి ముందు దీపం వెలిగించి, ఆ తరువాత ఈ బయట ప్రమిదలు వెలిగించు" అని చెప్పారు పార్వతమ్మగారు.

రాధ లోపలికి వెళ్ళింది.

రాధ లోపలికి వెళ్ళిపోయాక మురళీకృష్ణ "మాష్టారూ, మీరు మరోలా అనుకోనంటేనూ, నన్ను అపార్థం చేసుకోరంటేనూ నేను ఓ మాట అడుగుతాను మీ కిష్టమైతేనూ, మీ కభ్యంతరం లేకపోతేనూ..." అంటూ సందేహంగా ఆగాడు ... అడగాలా వద్దా అని

'అదేంటి కృష్ణా! నీకు మా దగ్గర సందేహం దేనికి, మొహమాటం దేనికీ' అన్నారు నారాయణమూర్తిగారు. "అడుగు బాబూ... ఇది నీ ఇల్లే అనుకో" అన్నారు పార్వతమ్మగారు.

"ఏంలేదు మాష్టారూ రాధకి ఎలాగూ పెళ్ళి చెయ్యాలనుకుంటున్నారు కదా? మీకు అభ్యంతరం లేకపోతే రాధని నేను పెళ్ళి చేసుకుంటాను. అయితే రాధకి కూడా నన్ను చేసుకోవడం ఇష్టం అవునో కాదో తెలుసుకోవాలి. నా సందేహం ఒకటి— మీ ఇంట్లో వారాలు చేసుకుని చదువుకున్న నాకు ఈ అర్హత ఉందా" అన్న సందేహం వెలిబుచ్చాడు మురళీకృష్ణ.

నారాయణమూర్తిగారు, పార్వతమ్మగారు ఇద్దరూ రెండుక్షణాలపాటు ఆశ్చర్యపోయారు. తాము నిజంగా వింటున్నారా, కలగంటున్నారా అని అనుకున్నారు. వెంటనే సమాధానం చెప లేకపోయారు, ఆ ఆనందంలోంచి తేరుకోని వారు.



దీర్ఘవ్యాధులకు ఉత్తమవైద్యం

దురభ్యాసములకు లోనై, దాంపత్యసౌఖ్యంపొందలేనివారికి హెర్నియా, చర్మవ్యాధులకు పోష్టుద్వారా వరిబీజం(బుడ్డ) ఇస్నోఫిలియా ఉబ్బసం (దమ్ము) జీర్ణాశయ(గ్యాస్ట్రిక్)మూత్ర,స్త్రీల వ్యాధులకు ఆపరేషన్ లేకుండా చికిత్స చేయబడును. -రండి

డా॥ దేవర

3/1 బ్రాడీపేట, గుంటూరు. (A.P.)

మీ గృహాలంకరణకు కావలసిన ఫర్నిషింగ్స్, డోర్ కర్టెన్స్, బెడ్ షీట్స్, టవల్స్, కార్పెట్ కవర్స్, సోఫా కవర్స్‌కు దర్శించండి

ఫోన్: 73708

డెకార్స్

V.H.R. కాంప్లెక్స్, బీసెంట్ రోడ్ విజయవాడ-2.

PAPUB

గొప్ప అవకాశము

30 రోజులు ఉచిత ప్రదర్శనము



జెనీవా 2 బ్యాండ్ ఆల్ వరల్డ్ ట్రాన్సిస్టర్. రు. 130/- మాత్రమే. సెల్సు టాక్సు, పోస్టేజీ, ప్యాకింగ్‌తో సహా. లైసెన్సు అవసరము లేదు. భారత దేశములో ఏ గ్రామమునకగాని, లేక పట్టణమునకుగాని వి.పి.పి. ద్వారా పంపబడును. రెండు సం॥ల గ్యారంటీ. నేడే మీ ఆర్డర్లు పంపండి.

GENEVA ELECTRONICS, (W.A.P.H)

136, New Layalpur, DELHI-51 Phone No. 212453.



చీకటిలో చిరుదీపం

"నన్ను క్షమించండి మాష్టారూ, మీ ఇద్దరి మీద ఉన్న గౌరవంతోనూ - రాధంటే ముందు నుంచీ ఉన్న సదభిప్రాయంతోనూ, అభిమానంతోనూ, తొందరపడి, అర్హతలేని దానికి ఆశించాను. మీ మనసు నొప్పిస్తే నన్ను మనస్ఫూర్తిగా మన్నించండి" అని అడిగాడు మురళీకృష్ణ.

"నో...నో...అదేంటోయ్ మురళీకృష్ణా ... నిన్ను అపార్థం చేసుకోవడం కాదు, నీకు అర్హత లేకపోవడం కాదు, మేం కలగా నీ కంటం లేదుకదా అన్న సందేహం వల్ల నీకు సమాధానం చెప్పలేకపోయాం. నిజం చెప్పాలంటే, ఆ అర్హత నీకుందా లేదా అన్నది కాదు నా ప్రశ్న... ఆ అర్హత నాకుందా లేదా అన్నదే నా అనుమానం - నువ్వో మంచి పొజిషన్‌లో ఉన్నవాడివి, నేను మామూలు రిటైర్డ్ మాష్టారిని. ఇదే నే నాలోచిస్తున్నాను?" అన్నారు నారాయణమూర్తిగారు.

"మాష్టారూ! మీరు పెద్దవారు అలా మాట్లాడకూడదు నేను ఏ పొజిషన్‌లో ఉన్నా మీకు మాత్రం ఎప్పుడూ మీ కృష్ణనే మాష్టారూ... మీ మురళీకృష్ణనే! కాకపోతే నాకు కావలసింది రాధ అభిప్రాయం కూడా తెలుసుకోవాలి?'

"దాందేముంది కృష్ణా! నిన్ను చేసుకోవడానికి దానికేంటి అభ్యంతరం... కావాలంటే దాన్నే అడుగుదాం" అని రాధని పిలవబోయిన మాష్టారికి అప్పుడే ...

నీరటి పట్టుచీరలో, రెండు చేతులలో వెలుగుతూన్న ప్రమిదలని పట్టుకొని గుమ్మం బయటికి అడుగేస్తూన్న రాధ కనిపించింది.

గుమ్మం దాటుతూన్న రాధకి ఈ మాటలన్నీ వినిపించాయి. రాధకి కూడా మురళీకృష్ణని చేసుకోవడం ఇష్టమే అని - ఆమె ముఖంలో సిగ్గు దొంతరలు తొంగి చూడ్డం, ఆ ప్రమిదల వెలుగులో ఆ ముగ్గురు గమనించారు.

శుభసూచకంగా, రాధ చేత చిచ్చుబుడ్డి కాల్పించాడు మురళీకృష్ణ.

పండగ పండగలానే కాకుండా, ఎంతో పండడిగా కొత్త కాంతులతో, కొత్త వెలుగులతో కనిపిస్తోంది నారాయణమూర్తిగారికి పార్వతమ్మగారికి.